విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గురువారం 23, మే 2024 4పేజీలు

కొల్లి నాగేశ్వరరావు ఘనంగా నివాళి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : తెలుగు రాష్ట్రాలలో నదుల అనుసంధానం నది జలాలకు సంబంధించిన హక్కుల కోసం, సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం అవిరుల కృషి చేసిన వ్యక్తి కొల్లినాగేశ్వరరావు అని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు. బుధవారం నెల్లూరు సంతపేటలోని రామకోటయ్య భవన్లో రైతు సంఘాల నాయకులు ఆధ్వర్యంలో జరిగిన కొల్లి నాగేశ్వరరావు 4వర్ధంతి సభలోఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజల రైతాంగ ప్రయోజనాల కోసం పులి నాగేశ్వరరావు చేసిన పోరాటాలు ప్రజల గుండెలో శాశ్వతంగా నిలిచిపోయాయని అన్నారు.వినిపించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదన్నారు. ఇటీవల ముగిసిన ఎన్నికల సమరంలో ప్రజలు ఎవరికైతే అధికారాన్ని కట్టబెడతారో వారు తక్షణం రాష్ట్రంలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులపైన దృష్టి పెట్టి రాష్ట్రాన్ని పరిరక్షణ చేసిన బాధ్యత ఉన్నదని ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు తక్షణం పూర్తి చేసే దశగా వారు ప్రయత్నాలు సాగించాలని అంకయ్య కోరారు.ఈ సభలో జిల్లా రైతుసంఘం అధ్యక్ష కార్యదర్శులు శాన్వాస్, గంగపట్నం రమణయ్య, బలిజపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని కొల్లినాగేశ్వరావుకు ఘనంగా నివాళి అర్పించారు.

విద్యార్థులు సమాజహితం కోసం కృషి చేయాలి:గవర్నర్ అబ్దుల్ నజీర్

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : విద్యార్థులందరూ జీవితంలో నైతిక విలువలు పాటిస్తూసమాజహితంకోసంకృషిచేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 8, 9 స్నాతకోత్సవ వేడుకలు గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి అబ్దుల్ నజీర్ అధ్యక్షతను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రక్షణ మంత్రిత్వశాఖ సైంటిఫిక్ అడ్వయిజర్, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ ఈఎన్‌టి శస్త్ర చికిత్స నిపుణులు డా.ఇ.సి.వినయ్‌కుమార్‌కు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ నుంచిగౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. తొలుతయూనివర్సిటీ ప్రగతి నివేదిక, కార్యాచరణ ప్రణాళిక నివేదికను వైస్ ఛాన్సలర్ జి.ఎం.సుందరవల్లి వివరించారు. అనంతరం గాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, రీసెర్చ్ స్కాలర్లులకు డిగ్రీ పట్టాలు, గోల్డ్ మెడల్స్‌ను గవర్నర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసి అభినందించారు. ఈసందర్భంగావిద్యార్థులనుద్దేశించి గవర్నర్‌మాట్లాడుతూ విద్యార్థు లందరూ ఒకలక్ష్యం నిర్దేశించుకుని ఆ లక్ష్యం నెరవేరేందుకు సంకల్పం, పట్టుదల కలిగి ఉండాలన్నారు. పెద్ద కలలు కనడానికి సంకోచకూడదని, బయటప్రపంచంలో మీకోసం ఎదురుచూసే అపరిమితమైన అవకాశాలు, అపరిమిత సామర్థ్యాలను సద్వినియోగం చేసుకునే దిశగాప్రయాణం సాగించాలన్నారు.మీరు సాధించిన డిగ్రీలు మీవ్యక్తిగత యోగ్యతకు నిదర్శనమని, సమాజానికి సేవచేయడానికి ఒక సోపానమన్నారు. కరుణ, సమగ్రత, గౌరవాన్ని నొక్కిచెప్పే సాంప్రదాయ విలువలను విద్యార్థులందరూ స్వీకరించాలని, మీరు ఈ విలువలకు కట్టుబడి ఉండటం మీతల్లి దండ్రులకు,ఉపాధ్యాయులకు గౌరవప్రదంగా ఉంటుందన్నారు. గత పదిహేనేళ్లుగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సమాజానికి సేవ చేయడంలో విశేషమైన పురోగతిని సాధించిందని, విద్యార్థుల జీవితాల్లో సానుకూలపరివర్తననుతీసుకురావడానికి అవసరమైన నైపుణ్యాలతో శక్తివంతం చేయడం,వివిధ ఔట్రీచ్,కమ్యూనిటీ, విస్తరణ కార్యక్రమాల ద్వారా విశ్వవిద్యాలయం స్పష్టమైన ప్రభావాన్ని చూపిం దన్నారు. ముఖ్యంగా సమాజంలోని అట్టడుగు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతిలో, విభిన్న రంగాలలో భాగస్వామ్యానికి అవకాశాలను అందించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధిని సులభతరం చేయడం ద్వారా విశ్వవిద్యాలయం సామాజిక పురోగతికితననిబద్ధతనుప్రదర్శించిందన్నారు.'సత్యం జ్ఞానమనంతం'అనే దాని నినాదాన్ని నిజం చేస్తూ విశ్వవిద్యాలయం తనసేవలు విస్తరిస్తుందని గవర్నర్ ప్రసంశించారు. అత్యుత్తమన్యాక్ ఎ గ్రేడును యూనివర్శిటీ పొందడం గర్వకారణమని, యూనివర్శిటీ అధ్యాపకులను గవర్నర్ అభినందించారు. డిజిటల్ విప్లవంతో సరికొత్త మార్పులుడిజిటల్ విప్లవం విద్యతో సహా మన జీవితంలోని ప్రతి అంశాన్ని మార్చివేసిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఈ డిజిటల్ యుగంలో పోటీతత్వం ఉండటానికి ఉన్నత విద్యాసంస్థలు తప్పనిసరిగా డిజిటల్ పరివర్తనసాంకేతికతలను, కృత్రిమ మేధస్సును స్వీకరించాలన్నారు. విద్యార్థులకు వారి భౌగోళిక స్థానంతో సంబంధంలేకుండాఉన్నతమైననాణ్యతతో కూడిన విద్యను అందించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనిగవర్నర్ అభిప్రాయపడ్డారు.నాణ్యమైన విద్యను పొందలేని మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఇది చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులందరికీ సమాన విద్యావకాశాలను అందించడానికి ఆన్‌లైన్ బోధన,ఇ-లెర్నింగ్ సిస్టమ్‌ల వంటి డిజిటల్‌ప్లాట్‌ఫారమ్‌ల సాంకేతికతను ఉపయోగించడం చాలా అవసరమన్నారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్, కాలేజ్–టు–విలేజ్, ల్యాబ్ టు ల్యాండ్, సోషల్ అవేర్‌నెస్ కార్యక్రమాలతో సహా సామాజిక ఔట్రీచ్ ప్రోగ్రామ్‌లు విశ్వవిద్యాలయంలో ప్రతి ఏడాది నిర్వహించడం అభినందనీమన్నారు. యూనివర్సిటీ–ఇండస్ట్రీ వర్క్‌షాప్‌ల ద్వారా విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించడంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని గవర్నర్ ప్రసంశించారు.

గవర్నర్ కి వీడ్కోలు

29

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : నెల్లూరు జిల్లా కాకుటూరులో విక్రమ సింహపురి యూనివర్శిటీ స్నాతకోత్సవంలోపాల్గొని విజయవాడ వెళుతున్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్కుజిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ , జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీస్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రా రెడ్డి వీడ్కోలు పలికారు. మంగళవారం రాత్రి నెల్లూరు విచ్చేసిన గవర్నర్ బుదవారం విక్రమ సింహపురి యూని వర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని నెల్లూరు నుండి సంఘమిత్ర ట్రైన్ లో బయలుదేరి విజయవాడ వెళ్లారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, నుడా వైస్ చైర్మన్ టి. బాపిరెడ్డి, ఎక్సైజ్ శాఖ ఇ .ఎస్ కె.నాగమ ల్లేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు :ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రోజువారీ తనిఖీల్లో భాగంగా బుధవారం కనుపర్తి పాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అలాగే స్ట్రాంగ్ రూములనుసిసిటీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలుచేశారు.ఈ తనిఖీల్లో నెల్లూరు సిటీరిటర్నింగ్అధికారివికాస్ మర్మత్, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గరిటర్నింగ్ అధికారి సేదు మాధవన్ పాల్గొన్నారు.

గ్రామాలలో గొంతు తడవని సురక్షిత తాగునీరు

- నిలిచిపోయిన జల్ జీవన్ పథకాలు - జల్ జీవన్ లక్ష్యం నెరవేరేనా?

విశాలాంధ్ర–కొండాపురం: గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తగినంత సురక్షిత తాగునీరు అందించాలనే ఉద్దేశంతో కేంద్రంలోని తాగునీరు మరియు పారిశుధ్య జలశక్తి మంత్రిత్వ శాఖ జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. నేషనల్ జల్ జీవన్ మిషన్ లో భాగంగా 2019 ఆగస్టు 15న కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. 2024 నాటికి ఫంక్షనల్ గృహ టాప్ కనెక్షన్ల ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి రోజుకు 55 లీటర్ల సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలనేది జల్ జీవన్ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పరిమాణంలో ఈ పథకం కింద నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా గల 19 కోట్ల గ్రామీణ గృహలలో నేటికి 12 కోట్ల గృహాలకు అనగా 63 శాతం గృహాలకే కుళాయి కనెక్షన్ ద్వారా సురక్షిత తాగునీరు సరఫరా చేయబడుతుంది. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో కొండాపురం మండలం అత్యంత వెనకబడి ఉంది. ఈ మండల పరిధిలో 19 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఈ పంచాయతీల పరిధిలో సుమారు పదివేల కుటుంబాలలో 40 వేలకు పైగా జనాభా ఉన్నారు. ఈ మండలంలోని అనేక గ్రామాలలో భూగర్భజలంలో ఫ్లోరిన్ ప్రభావం అధికంగా ఉంది. ఇప్పటికీ అనేక గ్రామాల ప్రజలు అధిక ఫ్లోరిన్ కలిగిన నీటిని తాగాల్సి వస్తుంది. కొంతమంది వాటర్ ప్లాంట్ల నుండి మంచినీటిని కొని తాగుతున్నారు. వ్యాపారస్తులు, సంపన్నులైతే పక్క మండలాల నుంచి తాగునీటిని తెప్పించుకుని తాగుతున్నారు. ఉద్యోగస్తులయితే ఇక్కడ నివాసం ఉండడానికి భయపడుతున్నారు. జల్ జీవన్ మిషన్ పథకం సక్రమంగా అమలు జరిగితే మండల ప్రజానీకానికి సురక్షిత తాగునీటి కష్టాలు తీరుతాయి. మండలంలో జల్ జీవన్ మిషన్ కింద రూ. 4.82 కోట్ల నిధులతో 26 తాగునీటి పథకాలు మంజూరయ్యాయి. జిల్లావ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నా కొండాపురం మండలంలో మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. మండలంలోని కొండాపురం, వెలిగండ్ల చింతల దేవి, తూర్పు ఎర్రబల్లి ,గరిమినపెంట , కొమ్మి పంచాయితీలలో ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. మండలంలో ఇప్పటివరకు ప్రారంభమైన 15 పథకాల్లో కొన్ని శంకుస్థాపనలతోనే నిలిచిపోయాయి. కొన్ని వివిధ దశల్లో నిలిచిపోయి ఉన్నాయి. కొన్నింటి ద్వారా అరకొర సేవలు మాత్రమే అందుతున్నాయి. ఈ పథకం కింద పనులు దక్కించుకున్న గుత్తేదారులు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. అధికారులు అటువంటి చోట్ల రీ టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి గ్రామాలలో తాగునీటి సమస్యను తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

గుండెపోటుతో టిడిపి సీనియర్ నాయకులు మృతి

విశాలాంధ్ర-రాపూరు : దక్కిలి గ్రామం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు చెలికం భాస్కర్ రెడ్డి (65) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతిచెందారు. భాస్కర్ రెడ్డి అకస్మిక మరణంతో కుటుంబం శోకంలో మునిగిపోయింది. దక్కిలి, మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు, బంధువులు, స్నేహితులు, అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురైనారు. ఆయనకు భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు. రాజకీయాలలో చాలా చురుకుగా ఉండేవారు. పిల్లి పుల్లారెడ్డి, నేదురుమల్లి రాజ్యలక్ష్మితో తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి రావడంతో కురుగొండ్ల రామకృష్ణతో మంచి సంబంధాలు ఉన్నాయి. భాస్కర్ రెడ్డి టిడిపిలోకి రావడంతో దక్కిలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కొంత ఇబ్బందికర పరిస్థితి ఉండేది. అందరితో మంచిగా వివాద రహితుడిగా, రాజకీయ పరిజ్ఞానం, గ్రామ అభివృద్ధి కోసం ఆలోచన చేసే వారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన మండల నాయకులు పలువురు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.

గరుడ వాహనంపై కొలువు తీరిన దేవదేవుడు

విశాలాంధ్ర - రాపూరు : పెంచలకోన క్షేత్రంలో జరుగుతున్న శ్రీవార్ల బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన ఘట్టం పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి జయంతి సందర్భంగా ఉదయం 5గంలకు, సాయంత్రం 6 గంలకు పూలంగి సేవ ఉదయం 8 గంలకు సింహవాహనసే వలో శ్రీవారిని సింహ వాహనం పై కొలువు తీర్చి వివిధ రకాల పుష్పా లతో, అభరణ లతో శోభాయానం గా అలంకరించి బుధవారం మేళ తాళాలతో మంగళ వాయిద్యాల నడుమ వేదపండితుల మంత్రోచ్చా రణల మధ్యలోనే మాడవీధుల్లోక్షేత్రో చ్ఛవం నిర్వహించారు స్వామివారిని నెత్రానందంగా భక్తులు అధిక సంఖ్య లో దర్శించుకోని పునీతులైనారు. ఉదయం 11.30 గం లకు స్నాపన తిరమంజనం సాయంత్రం 6 గంటల కు సహస్రధీపాలంకరణ సేవ ప్రధాన అర్చకులు సీతారామయ్య స్వామి, పెంచల పెంచల స్వామి, పండితులు అర్చకులు మంత్రోచ్చావాలమధ్య అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి 11గంటలకు ముఖ్యమైన ఘట్టం బంగారు గరుడు వాహనంపై శ్రీవారిని కొలువుతీర్చి వివిధ రకాల పుష్పాలతో అలంకరింపజేసి, ఆభరాణలతో శోభాయనంగా అలంకరించి గిరిజనవాయి ద్యాలతో, మేళతాళా లతోమంగళ వాయిద్యాలతో, లక్షలాది మంది భక్తుల గోవిందనామ స్మరణ ఘోషలతో ప్రధాన అర్చకులు, వే ద పండితులు, ఆర్చ కులు మంత్రోచ్చారణలతో కదలిరాగా స్వామి వారిని నేత్రా నందంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకోని మొక్కు లు తీర్చుకున్నారు. ఆలయ డిప్యూటీ కమీషనర్ మరియు కార్య నిర్వా హ ణాధికారి కే.విజయసాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో, సూళురు పేట చంగళమ్మ దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ దబ్బు గుంట వేంకటేశ్వర్లు పాల్గొని, కార్యక్రమాల్లో భక్తుల ఇబ్బందులు పడకుండా, అన్ని సౌకర్యాలు ఉండెవిధంగా సిబ్బందిని అప్రమత్తమ్ చెస్తు సూచనలు ఇస్తూ భక్తులకు అందుబాటు లోనె వుండాలని సిబ్బందికి సూచనలు చెసారు.

భక్తులకు అన్నప్రసాదం అందజేత

విశాలాంధ్ర- అనంతసాగరం : పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి జయంతిని పురస్కరిం చుకొని బుధవారం అనంత సాగరం మండలం రేవూరు గ్రామంలోని దాతలు, భక్తులు,గ్రామంలోని యువత సహాయ సహకారాలతో పెంచలకోనకు వెళ్లే భక్తులకు పులిహోర,దద్దోజనం భోజన ప్యాకెట్లు ఏర్పాటు చేసి కోనకు వెళ్ళే భక్తులకు అందించారు.మండల కేంద్రంలో స్వామివారిని దర్శించుకొని వారి ఆశీస్సులకోసం భక్తులు పలువాహనాలలో కోనకు బయలుదేరారు. అనంతరం స్వామివారిని దర్శించుకునే లక్షలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారి చల్లని దీవెనలు ప్రతిఒక్కరూ తీసుకోవాలని ప్రజలు కోరారు.

బ్రహ్మోత్సవాలకు భక్తులకు మజ్జిగ పంపిణి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రం లో జరుగుతున్న స్వామి వార్ల బ్రహ్మో త్సవలకు భక్తుల దాహార్తిని తీర్చెందుకు రాపూరు మండల స్థానికులుదివంగత నేత బండి కృష్ణారెడ్డి, బండి జయరాం రెడ్డిల జ్ఞాపకార్థం బండి కృష్ణారెడ్డి కుమారుడు మండల అభివృద్ధికి తాను స్వానంటు పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న బండి వేణుగోపాల్ రెడ్డి నెత్రుతవంలో బండి రత్నాకర్ రెడ్డి అద్వర్యాన ఏపూరు గ్రామ రహదారిలో మజ్జిగ చలివేంద్రను ఏర్పాటు చెసారు.

భూసార పరిరక్షణ పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలంలోని కోవూరు పందల పాడు గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో భూసార పరిర క్షణకై రైతులకు అవగాహన సదస్సు మండల వ్యవసాయాధి కారి వి.రాము ఆధ్వర్యంలో జరిగినది, రాము మాట్లాడుతూ రైతులందరూ ఖరీఫ్ సీజన్లో ముందు జాగ్రత్తగా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి భూసారాన్ని పెంపొందించాలని సూచించారు, పచ్చిరొట్ట విత్తనాలు అయిన పిల్లిపేసర,జనుము , జీలుగ పైర్లను పూత దశలో భూమిలో కలియదున్నడం వలన,,భూమిలో కర్బన శాతం వృద్ధి చెంది, స్థూల సూక్ష్మ పోషకాలు లభ్యమయ్యి మరియు నెలలో తేమ శాతం అభివృద్ధి చెంది, భూసారం పెరుగుతుంది అని తెలియజేసారు. వ్యవసాయశాఖ నానో టెక్నాలజీతో తయారు చేసిన నానో యూరియా ఈ సిజన్లో అందుబాటులొ వున్నాయని, 500 మి.లీ ఒక బస్తా యూరియా తో సమానమని పంట పై యూరియా కి ప్రత్యామ్నాయంగా పిచికారి చేయవచ్చు అని అలాగే ప్రస్తుతం వ్యవసాయశాఖ ద్వారా 50 శాతం రాయితీతో పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో వున్నాయని జనుము పూర్తి ఖరీదు రూ 88/-,సబ్సిడీ పోను రూ 44/- పిల్లిపెసర పూర్తి ఖరీదు 134/- సబ్సిడీపోను రూ 67/-మరియు జీలుగ పూర్తి ఖరీదు రూ 88/-సబ్సిడీ పోను రూ 44/-ఒక కేజీ విత్తనానికి రైతులు చెల్లించాలని అని,కావలసిన రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా పేర్లు నమోదు చేసుకొని,డబ్బులు చెల్లించి పొందవచ్చునని అలాగే కందుకూరు మండలానికి జనుము 151 క్వింటాలు, పిల్లిపెసర 34 క్వింటాళ్ల మంజూరు అయ్యాయని మండల వ్యవసాయాధికారి రాము తెలియజేసారు. పై కార్యక్రమంలో కోవూరు, పందలపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు కె .అభిషిక్త్, జి.రోజి మరియు రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పాలపిట్ట కావ్యం కందుకూరుకు సంబంధించిన

పలు అంశాల సమాహారం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పాలపిట్ట కందుకూరు సంబంధించిన వివిధ అంశాల సమాహారాలు క్రోడీకరించిన అద్భుత కావ్యమని రచయిత ముప్పవరపు కిషోర్ అన్నారు బుధవారం ఉదయం స్థానిక గ్రంథాలయంలో జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన పాలపిట్ట కావ్యాన్ని విద్యార్థులకు పరిచయం చేశారు ఈ కావ్యం కందుకూరుకు సంబంధించిన పలు అంశాల సమాహారం అన్నారు కార్యక్రమంలో గ్రంథపాలకురాలు పి నాగ రజని ప్రముఖ బుద్దిస్ట్ గాండ్ల హరిప్రసాద్ గ్యార చిరంజీవి లైబ్రరీ కమిటీ సభ్యులు షేక్ ఖాదర్ బాషా పగడాల రోశయ్య ఎస్కే సలోవర్ వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు

బ్రహ్మోత్సవాలలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-రాపూరు : పెంచలకోన క్షేత్రం జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో రాపూరు మండలం లోని వేపినాపి అరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ప్రమిలా రాజకుమారి, డాక్టర్ సూ ర్యధర్మేంద్ర నేతృత్వంలో మెడికల్ క్యాంపు మంగళవారం, బుధవారం, గురువారం మూడు రోజులు నిర్వ హించె ప్రభుత్వ వైద్యశాల రెండవ రోజు బుధవారం భక్తుల రద్దీ భక్తుల అరోగ్య సంరక్షణకు ఉచిత పరీక్షలు ఉచిత మందులు, ప్రభుత్వ వైద్య సిబ్బందిచే అందించడం జరిగింది. ప్రతి రోజు 24 మంది వై ద్య ఆరోగ్య సిబ్బంది షిఫ్ట్ మారుతూ వచ్చే భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా సర్వీసెస్ అందించడం జరుగుతుం దని, అత్యవసర చికిత్సలు ఏదన్న అవసరమైనచో కూడా 108 సర్వీస్ అందుబాటులో ఉంటుందని, మూడు రోజులు క్యాంపు నిర్వహించడం జరుగుతున్నదని పర్యవేక్షణ అధికా రిగా డాక్టర్ సూర్య ధర్మేంద్ర తెలియజేసారు. వైద్య సిబ్బంది సిహెచ్ఓ నజీమా,సూపర్ వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు,అరోగ్య సిబ్బంది తో భక్తులకు అరోగ్య సం రక్షణా సేవ లందిస్తున్నారు.

మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: లోన్ మంజూరు విషయంలో తనను మోసం చేసిన వ్యక్తుల పై, అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుడు కే.వెంకట శివ కుమార్ కోరారు. ఈ మేరకు స్థానిక జర్నలిస్టు భవన్ (ప్రెస్ క్లబ్)లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను నెల్లూరు జిల్లా రాపూరు మండలం గరిమెనపెంట గ్రామంలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. తన ఆర్థిక పరిస్థితి అవసరరీత్యా రుణము పొందాలని అన్వేషణలో ఉండే క్రమంలో, గత సంవత్సరం ఒక వ్యక్తి నుంచి ఫోన్ వచ్చిందని తెలిపారు. రుణము పొందేందుకు కావలసిన పత్రాల విషయంలో అన్ని, తనకు ఫోన్ చేసిన ఆ వ్యక్తి చూసుకుంటానని, లోన్ మంజూరు చేయిస్తానని నమ్మబలికినట్లు తెలిపారు. అందులో భాగంగా పలు పత్రాల పై సంతకాలు చేయించుకున్నాడని తెలిపారు. ఈ క్రమంలో తన పేరు మీద ఉన్న బ్యాంక్ చెక్కుల, ప్రాన్సర్ నోట్, పలు దరఖాస్తుల పై కూడా సంతకాలు చేయించుకున్నట్లు తెలిపారు. అనంతరం సుమారు రూ. 20 లక్షలు ఆ వ్యక్తి, పలు వ్యక్తుల పై ట్రాన్సుర్ చేసి పరారయ్యాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ లోన్ వ్యవహారంలో తాను మోసపోయానని, తాను గుర్తించి పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. అయినప్పటికీ తనకు న్యాయం జరగలేదని, సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

భూసార పరిరక్షణ పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-ఉదయగిరి: భూసార పరిరక్షణ పై రైతులకు అవగాహన సదస్సులను జరిగింది బుధవారం మండల పరిధిలోని గండిపాలెం, గుడినరవ అప్పసముద్రం రైతు భరోసా కేంద్రం పరిధిలో భూసార పరిరక్షణ పై అవగాహన సదస్సులను నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ వరకు ఉదయగిరి మండలంలో వివిధ రైతు భరోసా కేంద్రంలో ఈ అవగాహన సదస్సులు ర్యాలీలు చేపడతామన్నారు. రైతులు రసాయన ఎరువులు నుండి పంట భూమిని సంరక్షించుకోవడం ప్రతి రైతు యొక్క బాధ్యత దీనికిగాను ప్రతి ఒక్క రైతు తన పొలంలలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం నానో ఎరువుల వాడకం పచ్చ రొట్ట ఎరువులు సహజసిద్ధమైన ఎరువుల వాడకం జీవ సంబంధిత ఎరువులు వాడటం ఎంతో అవసరమన్నారు. దీనివలన మన భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు మన ఆరోగ్యాన్ని పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించగలమని అందులో భాగంగా భూసార పరిరక్షణ కొరకు రైతులకు పచ్చరొట్ట ఎరువుల విత్తనాలను 50 శాతం సబ్సిడీ మీద అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ పొలం పాస్ బుక్కు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ, ఉద్యమ నాయకులను సంప్రదించి రిజిస్టర్ చేసుకుని పొందవచ్చున్నారు. సబ్సిడీ మినహాయించి రైతు చెల్లించవలసినది జనుములు, జీలుగలు 10 కేజీలు చొప్పున 440 రూపాయలు పిల్లి పెసర 8 కేజీలు 536 రూపాయలు మాత్రమే అన్నారు.

కౌంటింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి- రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని 117–నెల్లూరు సిటీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ తెలిపారు. ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కౌంటింగ్ నిర్వహణపై సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ జూన్ నెల 4వ తేదీన ఉదయం 8 గంటలనుంచి ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియలో మొదటిగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపట్టనున్నామని తెలిపారు. అనంతరం8.30 గంటల నుంచి ఈవిఎంల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్నికల సిబ్బంది అందరూ అన్నివిభాగాలనుసమన్వయంచేసుకుంటూ కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ఓట్లను కార్పొరేషన్ కార్యాలయం స్ట్రాంగ్ రూమ్ నుంచి భద్రతా సిబ్బంది ఆధ్వర్యంలోజూన్ 3 వతేదీ రాజకీయ పార్టీలప్రతినిధులసమక్షంలో ప్రియదర్శిని కళాశాల కౌంటింగ్కేంద్రానికి తరలించనున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ఏజంట్లను నియమించుకుని, కౌంటింగ్ ప్రక్రియపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. నియమించుకున్న ఏజంట్లకు సంభందించిన రిటర్నింగ్ అధికారి వద్ద నుంచి ఐ.డీ కార్డులను తప్పనిసరిగా పొందాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలో చైర్లు, టేబుళ్ల ఏర్పాటు, ఇంటర్నెట్, కేబుల్స్, లాప్ టాప్స్, ప్రింటర్లు, స్కానర్లు, సిసి కెమెరాలు వంటి సాంకేతిక పరికరాలు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు,లైట్లు, తదితం మౌలిక సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రాంగణంలోతాగునీటివసతి,పారిశుధ్యనిర్వహణ, బారికేడ్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్ఓ ఆదేశించారు. కనుపర్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పార్కింగ్ వసతి కల్పించామని, పాఠశాలనుంచి ప్రియదర్శిని కళాశాలకు ప్రత్యేక మినీ బస్సుల సౌకర్యం కల్పించామని తెలిపారు. సిబ్బంది అందరికీ అవసరమైన స్నాక్స్, భోజన వసతి కల్పించనున్నామని తెలిపారు. కౌంటింగ్ హాళ్లలో నిబంధనల సూచికలు, కౌంటింగ్ వివరాలు ప్రదర్శించేందుకు భారీ స్క్రీన్లను ఏర్పాటు చేయనున్నామని సూచించారు. కేంద్రంలోకి మొబైల్ ఫోన్ల అనుమతి లేనందున, వాటి కోసం ప్రత్యేకంగా డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ సమిష్టిగా కృషి చేసి కౌంటింగ్ ప్రక్రియను విజయ వంతంగా పూర్తి చేద్దామని ఆర్.ఓ ఆకాంక్షించారు. ఈ సమా వేశంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రతినిధులు అదనపు కమిషనర్, శర్మద, ఏఆర్ఓలు వెంకటేశ్వరరావు, దేవి కుమారి, వెంకటరమణ, ఎలెక్షన్,డిటీ.మాధవి,స్వర్ణ,చక్రపాణి,సిబ్బంది పాల్గొన్నారు.

50శాతం రాయితీతో పచ్చ రొట్ట విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర–వలేటివారిపాలెం వలేటివారిపాలెం మండలంలోని అమ్మపాలెం మరియు చుండి గ్రామంలో భూసార పరిరక్షణకై రైతులకు అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సేంద్రియ ఎరువులతో సాగు రైతులకు బహు ప్రయోజనాలు చేకూరుతుందని తెలిపారు వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రసాయన ఎరువుల మాత్రమే వాడకుండా సేంద్రీయ పదార్థాలను వాడాలని సూచించారు దాంతో ఆరోగ్యవంతమైన భూమి తయారవుతుందని తెలిపారు ముఖ్యంగా ప్రధాన పంట సాగు చేయబోయే ముందు పచ్చ రొట్టె ఇచ్చే పంటలైన జనుము, జీలుగా, మరియు పిల్లి పెసర పూతకు రావడానికి 42 50 రోజులు పడుతుంది వీటిని లేత పూత సమయంలో భూమిలో కలయదున్నాలి ఈ విధంగా పచ్చ రొట్టెను కలియదునడం వలన భూమి సారావంతం కావడంతోపాటు పంటలు దిగుబడును కూడా అధికంగా ఉంటాయి మరియు పర్యావరణం దెబ్బ తినకుండా ఉంటుంది రసాయనకు ఎరువులు ఖర్చు వినియోగం తగ్గి నాణ్యమైన దిగుబడులు వస్తాయి, నేల భౌతిక స్థితి మెరుగుపడి భూమి గుల్లగా మారి నేలలో నీరు ఇంకే గుణం పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా 50% రాయితీ పైన పచ్చ రొట్టె విత్తనాలు అయినా జనుము , జీలుగు, పిల్లి పెసర అందజేస్తున్నామని తెలిపారు కావలసిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రం నకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలిపారు,అలాగే జీవన ఎరువులు అయినా రైజోబియం, వంటి జీవన ఎరువులు వాడుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది సేంద్రియ వ్యవసాయం గురించి వివరించడం జరిగింది అలాగే ద్రవ జీవామృతం తయారీ విధానమును రైతులకు చూపించడం జరిగింది అలాగే పి. ఎమ్. డి .ఎస్ ద్వారా నవధాన్యాలు భూమిలో సాగు చేసి వాటిని కూడా భూమిలో కలయదున్నటం భూమి సారవంతం అవుతుందని తెలిపారు అట్లాగే పి ఎం డి ఎస్ కిట్లు కావలసినవారు వారిని సంప్రదించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సిహెచ్ రవీంద్ర, నజ్మ మరియు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది నాగిరెడ్డి శివకుమారి, సుశీల, బాలకృష్ణ అమ్మపాలెం సర్పంచి చెన్నైబోయినఓబుల కొండయ్యమరియు రైతులు పాల్గొన్నారు.

నూతన మెడికల్ సర్వీసెస్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర–ఉదయగిరి: ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఏకగ్రీవంగా నూతన కమిటీ సభ్యులు ఎన్నుకున్నట్లు మెడికల్ సర్వీస్ అసోసియేషన్ పేర్కొన్నారు బుధవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఈ ఎంపిక ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఉదయగిరి తాలూకా అధ్యక్షుడు కలసపాటి వెంకటసుబ్బయ్య, సెక్రటరీ షేక్ గాజుల నౌషద్ బాబు, ట్రెజరర్ పిక్కిలి అసానయ్య, ఆర్గనైజ్ సెక్రెటరీ ఆకుల శ్రీనివాసులు, అసోసియేట్ ప్రెసిడెంట్ శేఖర్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీషేక్ బిబిజాన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాజా మొహిద్దిన్ ఎన్నికయ్యారు అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తాలూకా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఇబ్బంది పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర–అనంతసాగరం : అనంతసాగరం మండలంలో విద్యుత్ కోతలతో గ్రామాల్లో అంధకారం మొదలవుతుంది. మండుతున్న ఎండలు తీవ్ర ఒడగాల్పులతో ఒకపక్క జనం ఉక్కిరిబిక్కిరి అవుతుంటే, మరోపక్క విద్యుత్ కోతలు నరకం చూపుతున్నాయి. ఉక్కపోతతో ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారు, ఎండ తీవ్రత ఎక్కువ అవ్వడంతొ రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు సెగలు కక్కడంతో ఉష్ణతాపం తట్టుకోలేని చిన్నపిల్లలు, వృద్ధులు నానా హైరానా పడుతున్నారు. ఉష్ణతాపం తట్టుకోవడానికి రాత్రి వేళల్లో ఏసీలు కూలర్లు వినియోగం విపరీతంగా పెరిగింది. విద్యుత్ కోతలకు సమయపాలన లేకుండడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ కోతలపై తగు చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

నెలాఖరుకు మనబడి నాడు నేడు పనుల పూర్తి చేయాలి

విశాలాంధ్ర–ఉదయగిరి: మండలంలోని పాఠశాలలలో మనబడి నాడు నేడు పనులు ఈ నెలాఖరకు పూర్తి చేయాలని మండల విద్యాధికారులు షేక్ మస్తాన్వలి(1) తోట శ్రీనివాసులు(2) పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని కుర్రపల్లి, బోడబండ, జి సి పల్లి హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. చివరి దశలో ఉన్న పనులకు ప్రాధాన్యత ఇచ్చి ఈ నెల ఆఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి వెంకటేశ్వర్లు, షేక్ ఖాదర్ భాష టి సుభాషిని, మాలాద్రి పాల్గొన్నారు.

సంఘసంస్కర్త రచయిత రాజా రాం మోహన్ రాయ్ అశయాలను ఆదర్శంగా తీసుకోవాలి:ధనమ్మ

విశాలాంధ్ర – రాపూరు : స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్ర మంలో బుధవారం విద్యార్థులకు బ్రహ్మ సమాజ స్థాపకుడు సంఘ సంస్కర్త రచయిత రాజా రామ్మోహన్ రాయ్ వారి చేసిన త్యాగాలను ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని గ్రంథాలయ అధికారిని ధనమ్మ, ఉపాధ్యాయులు ఎస్కే ముస్తఫా విద్యార్థులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

గృహ సందర్శన ఉపాధ్యాయ వృత్తిలో భాగం

విశాలాంధ్ర – కొండాపురం :: విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ మంగళవారం నిర్వహించిన ఫ్రమ్ ద డెస్క్ ఆఫ్ ది ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యక్రమంలో మాట్లాడుతూ ఉపాధ్యా యులు ఏడాదికి రెండు పర్యాయాలు విద్యార్థులు ఇళ్లను సందర్శించాలని సూచించారు. ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి పాఠశాల సెలవు రోజుల్లో, సాయంత్రం వేళల్లో ఒక్కొక్క గ్రామం వెళ్లి విద్యార్థుల ఇండ్లను సందర్శించేవారు. విద్యార్థుల హాజరు, అభ్యసనపై తల్లిదండ్రులతో చర్చించేవారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలిగే ఆయనను తల్లిదండ్రులు తమ కుటుంబ సభ్యుడిగా భావించేవారు. ఆయన కొండాపురం జడ్పీ హైస్కూల్లో పనిచేసిన రోజుల్లోనే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు నామినేట్ చేయబడటం విశేషం.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్ : టీసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624
కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, అధీకృత అధికారి Email Id: authorised.officer@muthoot.com, సంప్రదించు వ్యక్తి - ఓంకారేష్ బి - 9902067892

బహిరంగ నోటీసు - ఆస్తి యొక్క వేలం కమ్ విక్రయం

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిర అస్తుల యొక్క విక్రయం

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని అధికారాలను ఉపయోగించి ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట 'కంపెనీ'గా చదుకొనునది) యొక్క అధీకృత అధికారి ఈ కింద పేర్కొన్న కస్టమర్ల (ఇకమీదట 'రుణగ్రహీతలు'గా చదుకొనువారు) కు మంజూరు చేసిన హౌసింగ్ రుణ సౌకర్యాలకు సంబంధించి హామీగా పెట్టిన ఈ కింద పేర్కొన్న ఆస్తులను (ఇకమీదట హామీగా పెట్టిన అస్తులుగా చదివేది) స్వాధీనం చేసుకోవడమైనది మరియు ఈ కింద పేర్కొన్నట్లుగా రుణగ్రహీతల నుంచి మీరిన బకాయిల చివరి చెల్లింపు జరిగేవరకు భవిష్యత్తు వడ్డీ మరియు దానిపై ఖర్చులతో రావల్సిన మొత్తం బకాయిలకు సంబంధించి ప్రజల నుంచి సీలు వేసిన టెండర్లను ఆహ్వానించడం ద్వారా "ఎచ్చట ఉన్నది అలాగే", "ఉన్నది ఉన్నట్లు", "అక్కడ ఉన్నది ఏమైనా" మరియు "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదిక/షరతులపై హామీగా పెట్టిన ఆస్తిని విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

వ. నం.	రుణగ్రహీత/లు పేరు & రుణఖాతా సంఖ్య	స్వాధీన టైప్& తేదీ	మొత్తం బకాయి (రూ.లు) & వర్తించే భవిష్యత్తు వడ్డీ	రిజర్వు ధర (రూ.)	ఇఎండి ధర (రూ.)
1.	రుణఖాతా సంఖ్య : 11206116842 1. శ్రీధర్ కొండూరు 2. కొండూరు సుకన్య 3. కొండూరు సుధీర్	భౌతిక స్వాధీనత 20-ఏప్రిల్-2024	16-మే-2024 నాటికి రూ.23,31,392.72/-	రూ. 19,60,000/-	రూ. 1,96,000/-

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి (లు) వివరాలు: ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, అల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, విడవలూరు మండలం, రామతీర్థం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, శివాలయం వీధి, వార్డ్ నం:1, సర్వే నం:876లో ఉన్న 40 అంకణాలు (లేదా) 320 చదరపు గజాల విస్తీర్ణపు భూమి మరియు 25 అంకణాల పూర్తికాని భవనం కలిగియున్న ఆస్తి మొత్తంగా. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తికి కుడిపక్కన దారి, దక్షిణం: గడ్డంశెట్టి సుందరంగారి ఇల్లు, పడమర: వీధి, ఉత్తరం: గోపిశెట్టి బోయయ్య ఇల్లు. ఈ సరిహద్దుల పరిధిలో 40 అంకణాలు (లేదా) 320 చదరపు గజాల విస్తీర్ణం మరియు అన్ని అనుభవ హక్కులతో 25 అంకణాల పూర్తికాని ఆర్‌సిసి భవనం.

తనిఖీ తేదీ తేదీ & సమయం: 06-జూన్-2024 & 07-జూన్-2024 ఉదయం 10.00 నుండి సాయంత్రం 05.00 వరకు
వేలం తేదీ: 27-జూన్-2024 ఉ.10.00 నుంచి మ.03.00 & బిడ్‌ను సమర్పించడానికి చివరి తేదీ: 26-జూన్-2024
విక్రయం జరుగు ప్రదేశం: విజయవాడ బ్రాంచ్: శ్రీ నివాస్, డి.నం. 57-2-15, కిలారువారి వీధి, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010

ఉద్దేశించిన బిడ్డర్లు పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో అస్తులను తనిఖీ చేయవచ్చు. బహిరంగ వేలం యొక్క నిబంధనలు &షరతులు:-
1)విక్రయం సర్ఫేసీ చట్టం, 2002 క్రింద ఉన్న మార్గదర్శకాలకు ప్రకారం ఈ కింద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి మరియు ఉద్దేశించిన బిడ్డర్లు సమర్పించాల్సిన ఆఫర్/టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు కచ్చితంగా లోబడి ఉంటుంది. 2) ఆస్తి ఏవైనా ఉన్నట్లయితే సదరు రుణ భారాలు సహా **"ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" "అక్కడ ఉన్నది ఏదైనా" మరియు "రీకోర్స్ లేకుండా"** షరతులతో విక్రయించబడును. 3) వేలంలో ఉన్న ఆస్తులను పైన పేర్కొన్న నిర్దిష్ట తేదీ &సమయంలో తనిఖీ చేయవచ్చు. అస్తుల తనిఖీ లేదా టెండర్ల సమర్పణకు సంబంధించి ఏవైనా సందేహాల కోసం, దయచేసి పైన పేర్కొన్న సంప్రదింపు నంబర్లలో సంబంధిత స్థానాల్లోని అధీకృత అధికారులను సంప్రదించండి. ఆసక్తిగల కొనుగోలుదారులు పై ఆస్తి కోసం రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఈఎండీ)కి గాను **"ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"**కు పేరిట **ముంబయిలో** చెల్లుబాటయ్యే **డిమాండ్ డ్రాఫ్ట్‌తో** పాటు సీల్డ్ కవర్‌లో తమ ఆఫర్‌లను పంపవచ్చు. 4) ఉద్దేశిత బిడ్డర్ ఆఫర్ డాక్యుమెంట్‌లతో పాటు ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన పాన్ కార్డ్ కాపీని మరియు బిడ్డర్ గుర్తింపు రుజువు మరియు పాస్‌పోర్ట్ కాపీ, ఎలక్షన్ కమిషన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి నివాస రుజువు మొదలైనవాటిని కూడా జత చేయాలి. 5) ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్తిని రిజర్వ్ ధర కంటే తక్కువగా విక్రయించడం జరగదు. 6) వేలంలో పాల్గొనే బిడ్డర్లు నిర్ణయించిన రిజర్వు ధరకు అదనంగా తమ ఆఫర్‌ను రూ.10000/- గుణిజాలలో పెంచుకునేందుకు అనుమతించబడతారు. 7) పేర్కొన్న ఆస్తులకు సంబంధించి అన్ని బకాయిలు మరియు అవుట్‌గోయింగ్‌లు అనగా., మునిసిపల్ పన్నులు, నిర్వహణ / సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు నీటి పన్నులు లేదా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఛార్జీలు మరియు విక్రయ ధృవీకరణ పత్రం రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఏవైనా ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా ఏవైనా ఇతర బకాయిలు విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు భరించవలెను. 8) విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు అమ్మకానికి సంబంధించి అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాతి పనిదినాలలోపు (ఇప్పటికే చెల్లించిన 10% ఇఎండీ మొత్తం సర్దుబాటు చేసిన తర్వాత) తుది బిడ్ మొత్తంలో 25% చెల్లించవలసి ఉంటుంది. విఫలమైన యెడల ధరావత్తు సొమ్ము డిపాజిట్ కోల్పోవల్సి ఉంటుంది. 9) అమ్మకపు ధరలో మిగిలిన 75% మొత్తాన్ని అధీకృత అధికారి విజయవంతమైన కొనుగోలుదారుకు అమ్మకం యొక్క ధృవీకరణను తెలియజేసిన 15 రోజులలోపు లేదా అధీకృత అధికారి రాతపూర్వకంగా మరియు పూర్తిగా వారి అభీష్టానుసారం అంగీకరించిన, పొడిగించిన వ్యవధిలోగా చెల్లించవలెను. 10) అధీకృత **అధికారి** తన అభీష్టానుసారం ముందస్తు నోటీసు లేకుండా అమ్మకపు నోటీసు యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను మార్చడానికి తన హక్కును కలిగి ఉంటారు. 11) ఒకవేళ రుణగ్రహీత / సహ-రుణగ్రహీత అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ వెచ్చించిన ఖర్చులతో పాటు మొత్తం బకాయిలను పైన పేర్కొన్న వేలం తేదీకి చెల్లించినట్లయితే ఆస్తి విక్రయించబడదు మరియు ఎం/ఎస్. ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌పై ఎటువంటి బాధ్యత / దావా లేకుండా ఉద్దేశిత బిడ్డర్ల నుండి స్వీకరించబడిన అన్ని బిడ్‌లు వారికి తిరిగి ఇవ్వబడతాయి. 12) హామీగా పెట్టిన ఆస్తిని విడిపించుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసీ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది. 13) ఏ కారణం చేతనైనా పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం వేలం జరగనట్లయితే సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయం జరిపించి సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను అమలు చేయవచ్చునని గమనించవలసిందిగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఈ నోటీసు తేదీ నుండి పైన పేర్కొన్న రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ మరియు ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తం బకాయిలను పూర్తి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ సర్ఫేసీ చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నిబంధన 8(6)&9 కింద రుణగ్రహీత/హామీదారు/తనఖాదారుకి చట్టబద్ధ 15 రోజుల నోటీసు జారీ చేయడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న నిబంధనలు మరియు షరతుల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తి విక్రయించబడుతుంది. 30 రోజుల వ్యవధిలో ఆస్తి నుండి ఛార్జి చేయబడని వారి సామాన్లు/వస్తువులను తొలగించవలసిందిగా రుణగ్రహీతలను అభ్యర్థించమైనది. లేకుంటే అది పూర్తిగా వారి బాధ్యత మరియు ఖర్చుపై ఆస్తి నుండి తొలగించబడును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 23-మే-2024 **సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున**

ట్రావెల్స్ బస్సు బోల్తా -డ్రైవర్ మృతి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గ పరిధిలోని సున్నపుబట్టి వద్ద బుధవారం తెల్లవారుజాము ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుబోల్తా పడి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. 10 మంది ప్రయాణికులకు తీవ్రమైనగాయాలు తగలడంతో వారిని నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళ్లిన సున్నపుబట్టి ప్రాంతంలో 45వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టి, ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టడంతో బస్సు డ్రైవర్ శీను అక్కడిక్కడే అక్కడే మృతి చెందాడు. ఈప్రమాదంలో బస్సులోని పదిమంది ప్రయాణికులకు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన అంబులెన్స్ లో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

29 విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రధానం : ఉపకులపతి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: విక్రమ సింహపురి యూనివర్సిటీ 8 9వ స్థాతకోత్సవంలో యూనివర్సిటీ ఉపకులపతి ఉపకులపతి జి.ఎం. సుందరవల్లి మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీలో స్నాతకోత్సవం సందర్భంగా 29 మందికి గోల్డ్ మెడల్స్ ను గవర్నర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. అలాగే స్నాతకోత్సవాల సందర్భంగా 275 మంది డిగ్రీ పట్టాలు, పరోక్షంగా 3వేల 301 మందికి విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. విక్రమ సింహపురి యూనివర్సిటీకి నాక్ సంస్థ ఏ గ్రేడ్ ఇవ్వటం వల్ల యూనివర్సిటీలో అనేక రకమైన ఇంజనీరింగ్ కోర్సులు ఏర్పాటు చేయడానికి అవకాశం వచ్చింది అన్నారు. అలాగే యూనివర్సిటీని అభివృద్ధి చేయడానికి మరియు సదుపాయాలు కల్పించుకోవడానికి అవకాశం వచ్చింద న్నారు. రాబోయే రోజుల్లో యువతకు అవసరమైన మరిన్ని కోర్సులు ఏర్పాటుచేసి విద్యను అందించ డానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హరినారా యణన్, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్,జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్,నుడా వైస్ చైర్మన్ టి.బాపిరెడ్డి డిఆర్డిఏప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి , టీచింగ్ ,నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నరసింహకొండలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మో త్సవాల సందర్భంగా నరసిం హకొండ యందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా శాఖ ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది. రెడ్ క్రాస్ వైద్య శిబిరమును వచ్చిన అనేకమంది భక్తులకు ప్రధమ చికిత్స, వారికి ఉన్నటువంటి వ్యాధులకు రెడ్ క్రాస్ ఏఆర్విక్లినిక్ వ్కెద్యుడువి. రమణయ్య సలహాలను మందులను ఉచితముగా ఇవ్వడం జరిగినది.దాసరి రాజేంద్రప్రసాద్,రెడ్ క్రాస్ జిల్లా శాఖ మేనేగింగ్ కమిటీ మెంబెర్ వైద్య శిబిరమునకు వచ్చినటువంటి భక్తులకు కూరగాయలమార్కెట్వద్ద ఉన్నటు వంటి రెడ్ క్రాస్ జనరిక్ మెడికల్ షాప్ నందు అతి తక్కువ ధరకు మందులను అందించడం జరుగుతుందని, అంబులెన్స్ సేవలను కూడా అందుబాటు లోకి తీసుకురావడం జరిగిందని, అవసరమైన వారు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో రెడ్ క్రాస్ వాలంటీర్స్ రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని భక్తులకు సేవలను అందించారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

విశాలాంధ్ర–ముత్తుకూరు: విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి చెందిన సంఘటన ముత్తుకూరు పినాకిని గ్రామీణ బ్యాంక్ సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద బుధవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు పినాకిని గ్రామీణ బ్యాంక్ సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ భూమిలోనికి ఇచ్చి ఉన్నది. ఆవు ఆహారం కొరకై అటుగా రావడంతో ఎర్త్ వైర్ కు విద్యుత్ సరఫరా కావడంతో ఆ వైరుకు ఆవు తగిలి అక్కడికక్కడే కుప్పకూలిపోయింది అని స్థానికులు తెలిపారు.

విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానంలో నిలవాలి

- శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుందని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జి. సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం కాకుటూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీకి నాక్ సంస్థ ఏ గ్రేడ్ ను ఇవ్వడం చాలా మంచి పరిణామం అన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ సమాజానికి మంచి పౌరులను అందిస్తుంది అన్నారు. ప్రముఖ కవి తిక్కన నెల్లూరు జిల్లా కు సంబంధించిన వారేనన్నారు. నెల్లూరు జిల్లాలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చదువుకున్నా రన్నారు.అలాగే భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ జిల్లా వాసి అని గుర్తు చేశారు. ఈజిల్లాలోనే ఎంతోమంది ప్రముఖులు చదువుకున్నారన్నారు. భారతదేశంలో ఉన్న 1168 యూనివర్సిటీలలో 12.3 కోట్ల మంది విద్యార్థులు ఉన్నతస్థాయి చదువులు చదువుకుంటు న్నారన్నారు. భారతదేశంలో 80శాతం మంది ఉన్నతశ్రేణి విద్యార్థులు ఇతర దేశాలకు వెళుతున్నారన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ పట్టాలు పొందిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లాలో పలు చోట్ల కార్డన్ సర్చ్

15 మంది అనుమానితులను అదుపులోకి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేత, దొంగతనాల నివారణ, అసాంఘిక శక్తుల ఏరివేతే కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశ్యం. జిల్లా యస్పిఆదేశాల మేరకు ఉదయగిరి, ఉలవపాడు, పాలెం, కలిగిరి, దుత్తలూరు పరిధిలలో కార్డన్ సర్చ్ నిర్వహించిన నెల్లూరు పోలీసులు. పాల్గొన్న సంబంధిత డీఎస్పీ, సీఐ, ఎస్ఐ, స్పెషల్ పార్టీలతో కలిపి ఆపరేషన్ నిర్వహించారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి ఈ కార్డన్ సర్చ్ ఆపరేషన్ఈ ఆపరేషన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం,చోరీ సొత్తు,అనుమానంగా ఉన్న రికార్డులులేని అన్నీవస్తువులు, వాహనాలు, అక్రమమద్యం, ఆయుధాలు, పేలుడుపదార్ధాలు, మాదకద్రవ్యాలువాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం.ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మ కచర్యలు అరికట్టుటకు ప్రణాళికలు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు ఉపేక్షించేది లేదన్నారు.

వైభవంగా నరసింహ స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర :– మనుబోలు : మండల పరిధిలోని లక్ష్మీనరసాపురం గ్రామంలో నర్సింహ స్వామి జయంతి సందర్భంగా గ్రామంలో మంగళ వారం రాత్రి వైభవంగా నిర్వహిం చారు. ఆలయ అర్చకులు వెంకట నాగ మునుస్వామి నర్సింహ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి గరుడ వాహనంపై కొలువు తీర్చారు. అనంతరం గ్రామస్తులు తమ భుజాలపై మోసి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో కమతాల వారిగా చలువ పందిళ్లు వేసి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. భక్తులు తమ ఇండ్ల వద్ద టెంకాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు.

బీసీ కాలనీలో పోలీసుల కార్టన్ సర్చ్

విశాలాంధ్ర–ఉదయగిరి: స్థానిక పట్టణంలోని బీసీ కాలనీలో బుధవారం ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కార్టన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలోని ప్రతి ఇల్లు ప్రతి వీధి సోదాలు నిర్వహించి ఆధారాలు లేని ఆరు మోటర్ బైక్ లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పెట్రోల్ బాటిల్స్, లూజు పెట్రోల్ విక్రయాల పై ప్రధాన దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు విక్రమసింహపురి విశ్వవిద్యాలయం స్నాతకోత్స వానికి రాష్ట్ర గవర్నర్ బుధవారం విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి అధికారులు, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.